**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 157 | volume: 1, Issue: 157 | ఆదివారం 04 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం




**హైదరాబాద్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ధ్యేయమని తెలిపారు. అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరాలనే ఉద్దేశంతో నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిరైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పట్టణాల్లో మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నిఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. నిరాష్ట్రంలో శాంతిభద్రతలు, సామాజిక సమానత్వం, సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే తెలంగాణను అన్ని రంగాల్లో ముందంజలో నిలపగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## వెనెజువెలాపై దాడులు చేసింది మేమే..



**న్యూయార్క్** : వెనెజువెలాపై జరిగిన భారీ దాడులు అమెరికానే నిర్వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా అదుపులోకి తీసుకున్నామని, వారిని వెనెజువెలా నుంచి తరలించినట్లు ట్రంప్ తెలిపారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రకటించారు. దాడికి సంబంధించిన పూర్తి వివరాలను మార్ ఎ లాగోలో నిర్వహించనున్న మీడియా సమావేశంలో వెల్లడిస్తామని పేర్కొన్నారు. నినికోలస్ మదురో ప్రభుత్వాన్ని రాజకీయంగా, ఆర్థికంగా బలహీనపరిచేందుకు గత కొంతకాలంగా అమెరికా తీవ్ర చర్యలకు దిగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా వెనెజువెలా చుట్టూ కరేబియన్ సముద్రంలో భారీ స్థాయిలో సైనిక బలగాలను మోహరించింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునే పేరుతో పసిఫిక్, కరేబియన్ సముద్రాల్లో అనుమానిత పడవలు, ఆయిల్ ట్యాంకర్లు, జలాంతర్గాములపై దాడులు చేస్తోంది. నిఈ నేపథ్యంలోనే శనివారం తెల్లవారుజామున వెనెజువెలా రాజధాని కరాకస్‌లో వరుసగా భారీ పేలుళ్లు సంభవించాయి. దాదాపు ఏడు ప్రాంతాల్లో పేలుడు శబ్దాలు వినిపించడంతో పాటు, తక్కువ ఎత్తులో యుద్ధ విమానాలు గర్జించాయి. ఒక్కసారిగా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ పేలుళ్లకు అమెరికా దాడులే కారణమని తాజాగా ట్రంప్ చేసిన ప్రకటనతో స్పష్టమైంది. ఈ పరిణామాలు లాటిన్ అమెరికా ప్రాంతంలో మరింత ఉద్రిక్తతలకు దారితీయనున్నాయని అంతర్జాతీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..



**సుక్మా** :ఛత్తీస్‌గఢ్లోని సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మొత్తం 14 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. సుక్మా జిల్లాలో 12 మంది మావోయిస్టులు చనిపోగా, బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతిచెందారు. నిమావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా రిజర్వ్ గార్డ్ బలగాలు శుక్రవారం సాయంత్రం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎదురుకాల్పుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్డు, మరో కీలక నేత హితేశ్‌తో పాటు మొత్తం 12 మంది మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. నిఘటనా స్థలంలో నుంచి ఏకే 47, ఇన్సాస్ రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, గోలీలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుల్లో మంగ్డు మినహా మిగిలిన వారి వివరాలను అధికారులు ధృవీకరిస్తున్నారు. మరోవైపు బీజాపూర్ జిల్లాలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారని అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నిగత ఏడాది కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ తాజా ఘటనతో మావోయిస్టు కార్యకలాపాలపై భద్రతా బలగాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.

# దశాబ్ద కాలం తర్వాత
## తెలంగాణలో దక్కిన విజయం ఇదే



- పంచాయతీల నుంచే అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం...
- తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరం...
- మీ విజయం సరికొత్త మార్పుకు నాంది కావాలి...
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్...

**కొండగట్టు, జనవరి 3:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన జనసేన పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లతో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. శనివారం కొండగట్టు పర్యటనలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన విజేత అభ్యర్థులకు పేరు పేరునా అభినందనలు తెలిపారు. పోటీ చేసిన సంఖ్యలో 50 శాతం విజయం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కొత్త నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. పంచాయతీల నుంచే అభివృద్ధి ప్రస్థానం ప్రారంభించాలన్నారు. సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించడం ద్వారా మీరు చాలా పెద్ద అడుగు వేశారని, ఎంత పెద్ద ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుందని వ్యాఖ్యానించారు. ఈ రోజు మీరు వేసిన అడుగు సరికొత్త మార్పుకు నాంది కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున 53 మంది అభ్యర్థులు విజయం సాధించారని, దశాబ్ద కాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇదేనని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. విజయం సాధించిన ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. తెలంగాణ నేల తనకు పోరాట స్ఫూర్తిని, రాజకీయ ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. తెలంగాణలో పుట్టిన పార్టీ జనసేన అని, ఇక్కడి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిదని పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరమని, మీ స్థాయి, మీ ప్రాంతాన్ని బట్టి ప్రజల కోసం పోరాటం చేయాలని సూచించారు. సిద్ధాంత బలంతో సహజంగా ఎదిగితే విభేదించడం ఎవరికీ సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. నిరాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకున్నానంటే తెలంగాణ అమరవీరులు ఇచ్చిన స్ఫూర్తే కారణమని పవన్ కళ్యాణ్ తెలిపారు. రజాకార్లపై తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం తనకు ఎప్పటికీ ప్రేరణగా నిలిచిందన్నారు. సమయం, క్రమశిక్షణ ఉంటే రాజకీయాల్లో మంచి స్థాయికి చేరుకోవచ్చని విజేతలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ తెలంగాణ ఇంఛార్జ్, టీటీడీ ఎల్.ఏ.సి. ఛైర్మన్ శంకర్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు బి. మహేందర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, ఆర్.కె. సాగర్, శ్రీమతి శిరీష తదితరులు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు క్షేమంగా ఉండాలని, తెలుగు ప్రజల ఐక్యత కోసం కలిసి పనిచేద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## శ్రీపురంలో శ్రీ శక్తి అమ్మ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న
## భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్



**వెల్లూరు:**తమిళనాడు రాష్ట్రం వెల్లూరు జిల్లా శ్రీపురంలో నిర్వహించిన శ్రీ శక్తి అమ్మ స్వర్ణోత్సవ వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ శక్తి అమ్మ ఆధ్యాత్మిక ప్రయాణం, సమాజ సేవకు అందించిన విశేష సేవలను ఘనంగా ప్రశంసించారు. నిశ్రీ శక్తి అమ్మ చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఆత్మవిశ్వాసం, శాంతి, సామాజిక బాధ్యతను పెంపొందించాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఆధ్యాత్మికత అంటే కేవలం ఆచారాలు మాత్రమే కాదని, ప్రేమ, కరుణ, మానవ సేవలోనే నిజమైన ఆధ్యాత్మికత దాగి ఉందని ఆయన స్పష్టం చేశారు. నిసమాజంలో బలహీన వర్గాల కోసం చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఉపరాష్ట్రపతి కొనియాడారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, మానవ విలువలను పరిరక్షించడం ద్వారా ఆధ్యాత్మికత మరింత బలపడుతుందని వ్యాఖ్యానించారు. నిపర్యావరణ పరిరక్షణపై కూడా ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రకృతిని కాపాడటం కూడా ఒక రకమైన దైవ సేవేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సమతుల్యత కాపాడితేనే భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించగలమని ఆయన తెలిపారు. నిఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక ప్రముఖులు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ శక్తి అమ్మ స్వర్ణోత్సవ వేడుకలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవకు ప్రేరణగా నిలిచాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## విలువలు లేని ఉన్నత విద్య సమాజానికి ప్రమాదకరంగా మారుతోంది..



**భోపాల్**: దేశంలో వైట్‌కాలర్ ఉగ్రవాదం ఆందోళనకరంగా పెరుగుతోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విలువలు, నైతికత లేని ఉన్నత విద్య సమాజానికి తీవ్ర ప్రమాదంగా మారుతోందని ఆయన హెచ్చరించారు. గత సంవత్సరం ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనలో నిందితులు ఉన్నత విద్యావంతులైన వైద్యులే కావడం కలచివేసిందన్నారు. వారి చేతుల్లో డిగ్రీలు ఉండగా, జేబుల్లో పేలుడు పదార్థాలు ఉండటం జ్ఞానం ఒక్కటే సరిపోదని, విలువలు, నైతికత కూడా అత్యంత అవసరమని స్పష్టంగా చూపిందన్నారు. నిఉన్నత విద్య పొందినవారే సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పనిచేయడం అత్యంత ప్రమాదకర ధోరణిగా మారుతోందని రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో దేశభక్తి, మానవీయ విలువలు, బాధ్యతాభావం పెంపొందించేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. జ్ఞానంతో పాటు మంచి విలువలు ఉన్నప్పుడే విద్య సమాజానికి శ్రేయస్కరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి

**-జిల్లా రవాణా శాఖ అధికారి : లక్ష్మణ్ ని...**

**ఇల్లంతకుంట,జనవరి 03 (మన వార్త ప్రతినిధి);** రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ పేర్కొన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా




ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులకు అవగాహన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు.వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండడంతో పాటు జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ ధరించాలని,కార్ల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు.జీవితం అమూల్యమైనదని అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు.మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని.18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన అనంతరమే తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వాలన్నారు.అధిక వేగం ప్రాణాల మీదికి తెస్తుందని.ఇంట్లో తమకోసం ఎదురు చూసేవారు ఉన్నారని వాహనదారులు గుర్తుంచుకోవాలన్నారు.వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.పాఠశాల స్థాయిలోనే వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.జిల్లా పరిషత్ పాఠశాల నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్,సర్పంచ్ మామిడి రాజు,మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,ప్రధానోపాధ్యాయిని ప్రేమలత,మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్,మోటార్ వాహనాల సహాయ తనిఖీ అధికారులు రజిని,పృథ్వీరాజ్ వర్మల తో పాటు జిల్లా పరిషత్ పాఠశాల,వాణి నికేతన్,వివేకానంద పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



**ఇల్లంతకుంట,జనవరి 03 (మన వార్త ప్రతినిధి);**సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్) ఆధ్వర్యం వహించగా,సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన సామాజిక సేవలు,మహిళా విద్యాభివృద్ధికి చేసిన కృషిని పలువురు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓరుపుల లక్ష్మన్,వార్డు సభ్యులు ముద్దాల అజయ్,పత్రీ అంజయ్య,దాసరి ఎల్లయ్య,రడం నాగయ్య,ఓరుపుల రాములు,గ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు...

**-ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్‌కు సన్మానం...**

**ఇల్లంతకుంట జనవరి 03 (మన వార్త ప్రతినిధి);** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా



శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రానికి విచ్చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాగందుల ప్రసాద్,మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,డైరెక్టర్ మచ్చ రాజేశం,మైనార్టీ అధ్యక్షుడు జమాల్,యువ నాయకులు తిప్పరపు వంశీ,సుదీర్,సోషల్ మీడియా అధ్యక్షుడు కాసుపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను కలిసిన ఆరెపల్లి సర్పంచ్ పాలకవర్గం..



**-గ్రామ సమస్యలపై వినతి..**

**ఇల్లంతకుంట,జనవరి 02 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండలంలోని ఆరెపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మరిజ మోహన్ రావు పాలకవర్గ సభ్యులతో కలిసి శనివారం మండల అధికారులను కలిశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఫారూఖ్,ఎంపీడీవో శశికళను శాలువలతో సత్కరించి,గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.సమస్యల పరిష్కారానికి సహకరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడికందుల భూమి రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్,నాయకులు బుర్ర స్వామి చరణ్,మరిజ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# చీలాపూర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన

**సర్పంచ్ శానగొండ సరూప, భాస్కరా చారి**

**బెజ్జంకి, జనవరి 3( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చీలాపూర్



గ్రామంలో గ్రామ సర్పంచ్ శానగుండ స్వరూప భాస్కరాచారి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ, మహిళ సాధికారిక అభివృద్ధి కార్యక్రమాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలువుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, మహిళ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పూలే దంపతులు జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్



**జహీరాబాద్, జనవరి 3 (మన వార్త):** ఈ దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి భాయి పూలే కు భారత రత్న అవార్డు ప్రధానం చేసి, ఆమె జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని సామాజిక ఉద్యమ సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సావిత్రి భాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పుడున్న మనువాద భావజాల ఆధిపత్యం దళిత, బడుగు బలహీన వర్గాల మహిళ లను విద్యకు దూరం చేశారని, పీడిత మహిళల విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే దంపతులు ప్రత్యేక పాఠశాల లు ప్రారంభించి విద్యనందించారని కొనియాడారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారని, తమకు సంతానం వద్దనుకుని పూర్తిగా తమ జీవితాల్ని అణగారిన ప్రజల కొరకు ధారపోసిన దార్శనికులు పూలే దంపతులు అని అన్నారు. కార్మికుల, స్త్రీల స్వేచ్ఛ కొరకు నిరంతరం ఉద్యమించిన పోరాట యోధురాలన్నారు. భారత విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి వచ్చిన హంటర్ కమిషన్ కు నివేదిక రూపొందించడంలో ప్రముఖ పాత్ర వహించి అందరి చేత మన్ననలు అందుకున్న మేటి విద్యావేత్త సావిత్రిబాయి పూలే అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా, అభ్యుదయ వాదిగా, అలుపెరుగని పోరాట యోధురాలిగా, గొప్ప వక్తగా, సాహితీ దిగ్గజంగా ఆధునిక భారతావనికి మేలిమి మనీ కిరీటంగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచి పోయారన్నారు. అలాంటి గొప్ప మహిళ స్ఫూర్తిని భావి తరాలకు అందించడానికి సావిత్రిబాయి పూలే జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం మాదిగ, ఉల్లాస్ మాదిగ, జైరాజ్ మాదిగ, నిర్మల్ మాదిగ, మొగుడంపల్లి మండల ఇంచార్జి, మైకల్, న్యాయవాది అలిగి సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైరాజ్, సుకుమార్, ప్రవీణ్, చంద్రయ్య, మోహన్, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాలు, సలహాలు 5 లోపు తెలపాలి



**-మున్సిపల్ కమిషనర్...**

**జహీరాబాద్, జనవరి 3 (మన వార్త):** జహీరాబాద్ మున్సిపాలిటీ లో విభజించిన 37 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్స్ పై అభ్యంతరాలు, సలహాలు ఈ నెల 5 వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల లోపు తెలుపాలని జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ తెలిపారు. రానున్న సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రకటించిన 37 వార్డులకు డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్స్ విడుదల చేయడం జరిగిందని, అట్టి విషయమై అభ్యంతరాలు ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి, వివరాలు అందజేయాలని కమిషనర్ కోరారు.


# ప్రజాసేవయే నా లక్ష్యం




**-ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చిన 1వ వార్డు సభ్యులు కొంకటి సంపత్...**

**బెజ్జంకి,జనవరి 3(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలోనీ పోచమ్మ టెంపుల్ ఆవరణలో గల రోడ్డుపై గుంత ఏర్పడి గత కొన్ని నెలల నుండి ఏలాంటి మరమ్మతులు లేకుండా ఉన్నటువంటి గుంతను ప్రజాసేవయే నా లక్ష్యం..అని నన్ను గెలిపించిన నా వార్డు సభ్యులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏన్నికల్లో హామీ ఇచ్చి,గెలిచిన కొన్ని రోజులకే తన స్వంత డబ్బులతో గుగ్గిళ్ళ గ్రామ మొదటి వార్డ్ మెంబర్ కొంకటి సంపత్ ఆ యొక్క గుంతను పూడ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు.ఇతను చేసిన కృషికి గ్రామస్తులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## దూరాన్ని చెరిపేస్తూ బంగారు భవితను చేరువ చేస్తూ ప్రధాన మంత్రి మోడీ కానుక




**-కల్లేపల్లి గ్రామంలో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణి...**


**బెజ్జంకి,జనవరి 3(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థులకు పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ పుట్టినరోజు కానుకగా సైకిళ్లను ప్రభుత్వ పాఠశాలలో పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మాహిపాల్ రెడ్డి,పలువురు బీజెపి నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ వారి పుట్టినరోజు సందర్భంగా మోడీ కానుకగా విద్యార్థులకు దూరాన్ని దగ్గర చేయాలని ఉద్దేశంతో సైకిల్ ఇవ్వడం జరిగిందని వీటిని ఉపయోగించుకొని 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది గ్రామానికి పాఠశాలకు పేరు తేవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు,కళ్ళేపల్లి ఉపసర్పంచ్ బుర్ర శశివినీత్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 50 ట్రిప్పుల ఉసుక సీజ్



**పెబ్బేరు.జనవరి03(మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండలంలోఅయ్యవారిపల్లి మరియు నిబూడిదపాడు గ్రామాల మధ్యల ఇసుక ఉన్నట్లు పెబ్బేరు తహసిల్దార్ ఆదేశం మేరకు వాగు దగ్గర మండల ఎస్సైనిసమక్షంలో 50 ట్రిప్పులు ఇసుకను సీజ్ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల జిపిఓలు. మండల గిర్ధవర్ ఆర్ ఐ రాఘవేంద్రరావు.మరియు పెబ్బేరు ఎస్ఐ. ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్. పాల్గొన్నారు.సిజ్ చేసిన ఇసుకను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేలం వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డికి మచ్చ బొల్లారం డివిజన్ టిఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 3 మన వార్త:**అల్వాల్ సర్కిల్లోని మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలుసుకుని, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు.నిసామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన గౌరవ డాక్టరేట్ గ్రహీత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పేదల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల సమస్యలు ఎమ్మెల్యే చొరవతో పరిష్కారమవుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.నిఅలాగే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.నిఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దప్పురాజు, సులోచన, శ్రీనివాస్, సరిత, రమేష్, వర్ష, శారద, నరసమ్మ, శోభ, విజయ్, వీరయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

**-ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి...**




**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి 03** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 2026 వాల్ క్యాలెండర్ ను మరియు టేబుల్ క్యాలెండర్ ను ఈరోజు గౌరవ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ గారు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలోని ఉపాధ్యాయులంతా పదవ తరగతి విద్యార్థుల సిలబస్ ను తొందరగా పూర్తిచేసి పరీక్షలకు ప్రిపరేషన్ ప్రారంభించి, ఈ సంవత్సరం మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రంలోనే మన జిల్లాను అగ్రగామిగా నిలపాలని అందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే భిన్నంగా ఈసారి పదవ తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ అదనపు సమయాన్ని కేటాయించడం జరిగింది అని సీబీఎస్సీ తరహాలో విద్యార్థుల ప్రిపరేషన్ కి సమయం ఇవ్వడం వల్ల విద్యార్థుల యొక్క మానసిక ఆందోళన తొలగి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, కోనరావుపేట మండల అధ్యక్షుడు గాజంగి విష్ణు,రాష్ట్ర కౌన్సిలర్ మామిడాల రమేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పులి ప్రవీణ్ కుమార్,రాష్ట్ర కౌన్సిలర్లు గోలి రాధకిషన్, ఇప్పకాయల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఈ-శ్రమ్, బీఓసీడబ్ల్యూ నమోదు శిబిరం నిర్వహించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 3మన వార్త:**అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్మికుల సంక్షేమం, సాధికారత లక్ష్యంగా అల్వాల్‌లో ఈ-శ్రమ్ మరియు బీఓసీడబ్ల్యూ (బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్) నమోదు శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని అంకిత ఎన్జీవో సహకారంతో ఏర్పాటు చేయగా,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ముఖ్యంగా రోజువారీ కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.నిఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల శ్రమకు గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని, ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులైన వారికి చేరేలా ఇలాంటి నమోదు శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాజిద్, యాదగిరి గౌడ్, లింగారెడ్డి, సందీప్, మహేష్, లోకేష్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు






**మధిర, జనవరి3( మన వార్త ):** దెందుకూరు ప్రాథమిక పాఠశాల హెచ్ డబ్ల్యు స్కూల్ నందు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి జన్మదిన పురస్కరించుకుని ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎ ్రా ల వ ా ల తో అలంకరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని గరికపాటి సునీత ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్యామలరావు, మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలు, బాలికల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వితంతు వివాహాలు, ప్లేగు వ్యాధి బాధితుల కోసం ఆమె చేసిన సేవలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు బండారు నాగరాజు,షేక్ మొహమ్మద్,అంగన్వాడీ టీచర్ సావిత్రి, పాఠశాల సహాయకురాలు ప్రమీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి, మౌలికవసతుల కల్పనపై దృష్టి సారించాం

**-మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ-సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు...**



**మధిర,జనవరి 3(మన వార్త):**గత పదేళ్ల నుంచి దెందుకూరు గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్న కాంగ్రెస్ పార్టీని గ్రామ ప్రజలు ఆదరిస్తున్నారని దెందుకూరు మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ అన్నారు.గ్రామంలో పెండింగ్ పారిశుధ్య పనులను నూతన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు వేగవంతం చేశారు.ఈ మేరకు గ్రామంలో దెందుకూరు ఖమ్మంపాడు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను జెసిపి ద్వారా శనివారం తొలగించారు.సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావుతో కలిసి కోట వెంకటకృష్ణ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ,గడిచిన 10 ఏళ్లలో గ్రామ అభివృద్ధిపై ద్రుష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టామన్నారు.అనంతరం సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామంలో రహదారులు, విద్యుత్ సౌకర్యం,ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్స్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు,పగిడిపల్లి కిషోర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా అమ్మవారి దర్శనం, అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 3 మన వార్త:**ఇంద్రనగర్‌లోని మూడు దేవాలయాల్లో నిర్వహించిన పౌర్ణమి సందర్భంగా కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.నిఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.నిఈ పౌర్ణమి వేడుకల్లో బిక్షపతి, మోసిన్, జంథార్, జేడీ నర్సింహులు, ప్రభాకర్, వీరేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## సంక్రాంతి పండుగ ముందే పండగ వెలుగును తీసుకొచ్చిన మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్





**-మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...**

**శేరిలింగంపల్లి,జనవరి 03 (మన వార్త)** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ట్రస్ట్ ప్రతినిధులు మిరియాల ప్రీతం,మిరియాల యమునా అధ్యక్షత వహించగా,పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ ముగ్గుల పోటీల్లో వంద మందికి పైగా మహిళలు,యువతులతో పాటు కొందరు పురుషులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల ముగ్గులతో పీజేఆర్ స్టేడియం ప్రాంగణం కళకళలాడుతూ సంక్రాంతి పండుగ శోభను ప్రతిబింబించింది.సంప్రదాయ రంగులు, వివిధ డిజైన్లతో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.పాల్గొన్న మహిళలు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ పోటీలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు మాట్లాడుతూ,సంక్రాంతి పండుగ రైతన్నలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన పండుగగా,గ్రామీణ జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.గ్రామాల్లో ఇంటిల్లిపాది బంధుమిత్రులతో పాటు పశువులతో కలిసి ఆనందంగా జరుపుకునే భారతీయ సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి ఒక విశేషమైన పండుగగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా సంక్రాంతి పండుగను పది రోజుల ముందే అందరితో కలిసి జరుపుకున్న ఆనందం కలిగిందని తెలిపారు.మహిళల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయ సంస్కృతిని నేటి తరానికి చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం ప్రాంతీయ ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచిందని.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్,చందానగర్ కార్పొరేటర్ రఘునాథ రెడ్డి,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,వెంకట్రావు,కుమారి,సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం రోడ్డు ఎక్కిన నివాసితులు

**-మూడు వేల మందితో నిరసన ర్యాలీ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి..**

**-జోక్యంతో యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించే హామీలి...**






**శేరిలింగంపల్లి జనవరి 03, (మన వార్త)** చందానగర్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, అపర్ణ హిల్స్ పార్క్, అపర్ణ సిలికాన్, అపర్ణ గార్డెనియల్ వంటి ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన నివాసితులు పెద్ద సంఖ్యలో ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. తమ ఇళ్లకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని, గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిరోజువారీ పనులు, ఉద్యోగాలు, విద్యార్థుల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని నివాసితులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని, వర్షాకాలంలో అయితే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని వారు వివరించారు. అంబులెన్సులు, స్కూల్ వాహనాలు కూడా సకాలంలో చేరలేని దుస్థితి నెలకొందని పేర్కొన్నారు.నిఈ సమస్యపై గతంలో అనేకసార్లు జిహెచ్ఎంసి అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించినప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని నిరసనకారులు ఆరోపించారు. కోట్ల రూపాయలు వెచ్చించి ఇళ్లు కొనుగోలు చేసిన తమకు కనీసం నడవడానికి సరైన రహదారి కూడా లేకపోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు.నివేలాదిగా తరలివచ్చిన ప్రజలు ప్లకార్డులు పట్టుకుని, “రోడ్డు కావాలిడ హామీలు కాదు”, “అభివృద్ధి ఎక్కడ?” వంటి నినాదాలతో తమ నిరసనను గళమెత్తారు. కొంతసేపు చందానగర్ పరిసర ప్రాంతాలు నినాదాలతో మార్మోగాయి.నిఈ నిరసన ర్యాలీ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి హుటాహుటిన చందానగర్‌లోని మియాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్□48 కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉప కమిషనర్ శశిరేఖ గారిని కలిసి, నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా వివరించారు.నిరోడ్ల మరమ్మతులు, శాశ్వత రహదారి నిర్మాణ పనులు వెంటనే యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, ప్రజల సహనానికి హద్దులు దాటుతున్నాయని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి. అధికారులకు సూచించారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్నికి దారి తీసినవారు అవుతారనిహో వారు హెచ్చరించారు..

## సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..




**-వెంకట్రావుపల్లెలో ఘనంగా 194వ జయంతి కార్యక్రమం....**

**ఇల్లంతకుంట,జనవరి 03 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో సామాజిక విప్లవకారిణి,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక అంబేద్కర్□మహాత్మాగాంధీ తెలంగాణ తల్లి చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,గ్రామ శాఖ కార్యదర్శి మంద అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి,అడ్వకేట్ కడగండ్ల తిరుపతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్‌లో జన్మించారని తెలిపారు.భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.మహిళా విద్య,అంటరానితన నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రిబాయి పూలే అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు.1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి,ఆడపిల్లలకు మరియు నిమ్న వర్గాల పిల్లలకు విద్యను నిషేధించే సామాజిక ఆచారాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు.అవమానాలు, అడ్డంకులను లెక్కచేయకుండా మహిళలకు విద్యనే విముక్తి మార్గమని చాటిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.బ్రాహ్మణీయ కులతత్వం,మత వ్యవస్థలపై పోరాటం చేసి,ఆధునిక భారతదేశంలో సామాజిక చైతన్యానికి బాటలు వేసిన వ్యక్తులుగా జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే దంపతులు నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనగోని అవినాష్,వార్డు సభ్యులు మంద బాలయ్య,జెట్టి నాగరాజు,మంద అనిల్ పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు ఐరెడ్డి రవీందర్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, మంద లింగం, దుద్దేడ బాల గౌడ్, మంద రాములు,మామిండ్ల కనకరాజు,నల్ల శ్రీహరి,ఎంద్ర యాదగిరి, భూమిరెడ్డి,ఎంద్ర చందన్,నర్సయ్య,మొగిలి, గొల్లపల్లి మల్లయ్య,కనుకరెడ్డి, రాజలింగం,రాజేశం,మహేష్ ,శ్రావణ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలి

## హుజూరాబాద్ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్‌లో బాలిక జననం



**ఎల్కతుర్తి జనవరి 3 మన వార్త ప్రతినిధి** హుజూరాబాద్ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్‌లో శనివారం రోజున ఎల్కతుర్తి మండలం ఇందిరా నగర్ గ్రామపంచాయతీ ప్రభుత్వ కార్యదర్శి గబ్బేటి స్వామి కీర్తన ఆరోగ్యవంతమైన బాలిక జన్మించింది. తల్లి శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.నిఈ సందర్భంగా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ఏమాత్రం తగ్గని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు నిపుణుల సేవలు ఆధునిక పరికరాలు శుభ్రత 24 గంటల అత్యవసర సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయని వివరించారు.నిప్రభుత్వ ఆసుపత్రులపై అపోహలు వీడాలని గర్భిణీలు నిర్భయంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు

## జిలుగుల గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-ప్రథమ బహుమతి వరలక్ష్మి గ్రామక్య సంఘానికి చెందిన పెద్ది రజిని శ్రీరామోజు జ్యోతి...**

**ఎల్కతుర్తి జనవరి 03 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో తొలి మహిళా గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిలుగుల గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల



పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరలక్ష్మి గ్రామక్య సంఘం అధ్యక్షురాలు ఎం. మంజుల, వివో ఏ. రావుల స్వరూప, మరియు మహాలక్ష్మి గ్రామక్య సంఘం అధ్యక్షురాలు కె. విమల, వివో ఏ. టి. స్వప్న మహిళ సంగం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి రవీందర్ రెడ్డి పిఎస్ హెచ్ఎం జి. సునంద, కె. స్వప్న హాజరై మహిళలను ప్రోత్సహించారు. మహిళలంటేనే అన్ని రంగాల్లో ముందుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన వరలక్ష్మి గ్రామక్య సంఘానికి చెందిన పెద్ది రజిని, శ్రీరామోజు జ్యోతి, ద్వితీయ బహుమతి గెలుపొందిన మహాలక్ష్మి గ్రామైక్య సంఘానికి చెందిన మిరియాల నిర్మల, ఆరేపల్లి రమ్య సమైక్య సంఘాల సభ్యురాళ్లకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ ఎండి హైమద్ పాషా,గ్రామ మహిళలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**-పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు...**

**ఎల్కతుర్తి జనవరి 03 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్



విద్యాలయంలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయు రాలు, స్త్రీ విద్యా పితామహి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపట్టారు.సావిత్రిబాయి పూలే మహిళల విద్యాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. నేటి నూతన యుగంలో ఆడపిల్లలు విద్యలో ముందుకు వెళ్లి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నడిపెల్లి ప్రభాకర్ రావు, సుధీర్ రావు, షెహనాజ్ రాని, శ్వేత, అనిషా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళా విద్యకు బాటలు వేసిన సావిత్రిబాయి..

**-రాజన్న సిరిసిల్లలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు...**

**రాజన్న సిరిసిల్ల, జనవరి 03 (మన వార్త ప్రతినిధి)** ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి



ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శనివారం సహస్ర జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్,జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్‌లో జన్మించారని తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. మహిళా విద్య,అంటరానితన నిర్మూలన,సామాజిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రిబాయి పూలే అహర్నిశలు కృషి చేశారని అన్నారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి,బాలికలకు మరియు నిమ్న వర్గాల పిల్లలకు విద్యను నిషేధించే సామాజిక ఆచారాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని వివరించారు. అవమానాలు,అడ్డంకులను లెక్కచేయకుండా మహిళలకు విద్య ద్వారానే విముక్తి సాధ్యమని చాటిన సామాజిక ఉద్యమకారిణిగా సావిత్రిబాయి పూలే నిలిచారని తెలిపారు. కరుడుగట్టిన బ్రాహ్మణీయ కులతత్వం,మత వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక భారతదేశంలో సామాజిక చైతన్యానికి బాటలు వేసిన వ్యక్తులుగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ వేముల అక్షయ,కో-కన్వీనర్ శ్రీహరిక,జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల ఆదిత్య,జిల్లా సమితి నాయకులు మంద నిఖిల్,రాణి,శ్రీజ,అశ్విత,లాస్మిన్,శ్రీవాణి,నిఖితతో పాటు సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు లో శంకుస్థాపన చేసిన

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ

**- 96 గదుల ధర్మశాల మరియు దీక్ష విరమణ మంటపం శంకుస్థాపన...**

**జనవరి 03 (మన వార్త ప్రతినిధి)**

పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటనలో భాగంగా భక్తుల సౌకర్యాల అభివృద్ధికి కీలక అడుగు పడింది. ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయ స్వామి గుడి పరిసరాల్లో భక్తుల వసతి సౌకర్యాలను విస్తరించేందుకు



నిర్మించనున్న 96 గదుల భవనానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టు మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిఅధికారులు, జనసేన నేతలు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించారు. కొండగట్టుకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుండటంతో, వసతి కొరత సమస్యను తీర్చడానికి ఈ 96 గదుల నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఆలయ పరిసరాల్లో మరిన్ని మౌలిక వసతుల అభివృద్ధికి కూడా సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నిపవన్ కళ్యాణ్ తో పాటు టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం తదితరులు పున్నారు.పవన్ కళ్యాణ్ గ్రూప్ లో మెడిపెల్లి సత్యం బలమైన స్టూడెంట్,కొండగట్టు పునర్జన్మ నిచ్చింది అనడానికి ప్రత్యేక సాక్షి సత్యం.కొండగట్టు గిరి ప్రదక్షిణ కు నా వంతు కృషి చేస్తానన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి 1,70,000/- రూపాయల జరిమానా

**-మద్యం సేవించి వాహనాలు నడవవద్దు, నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దు...**

**-గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి...**




**గజ్వేల్ జనవరి 03 మన వార్త ప్రతినిధి** సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 17 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (17) మందికి 1,70,000/- రూపాయల జరిమానా విధించారనిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూనిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.నిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ని యం. మురళిని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించిన



**-గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి...**

**గజ్వేల్ జనవరి 03 మన వార్త ప్రతినిధి** ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మంది వాహనదారులకునిమద్యం సేవించి వాహనాలు నడపడం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన డ్రైవర్ల పై 10 వేల రూపాయల జరిమానా కోర్టులో విధించడం జరుగుతుందన్నారు. మరియు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.నిడ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండవసారి దొరికితే 15వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరియు ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారునిఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి కి అందజేత



**కల్వకుర్తి జనవరి.03 మనవార్త ప్రతినిధి.** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 9,10,11, తేదీలలో జరిగే శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పడకల్ సర్పంచ్ శ్రీమతి దోకురి సునీత ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి.శ్రీనివాసమూర్తి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి.నర్సింలు, ఎం.ఏ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్ నాయకులు ఎల్ మల్లేష్ వద్దే రాజు, పులిజాల విష్ణు, ఏ కిరణ్ కుమార్ గౌడ్ ,తది తరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలనలో ఆమనగల్ కంపు కంపు : రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి జనవరి 3 మన వార్త ప్రతినిధి** తన సొంత డబ్బులతో కాలనీలో డ్రైనేజీ పనిని పూర్తి చేస్తా టీఆర్ఎస్ పార్టీ ఉప్పల వెంకటేష్ ఉప్పలనిఆమనగల్ మున్సిపాలిటీలో బిజెపి ప్రభుత్వంలో ఆమనగల్ పట్టణ కేంద్రం కంపుగా తయారైందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అనే విధంగా బిజెపి పాలన ఉందని దానికి నిదర్శనమే ఆమనగల్ పట్టణంలోని రోడ్లను మురికి కాలువలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఇలా ఏది కూడా అభివృద్ధికి నోచుకోలేదని ఇంకా కాంగ్రెస్ విషయానికొస్తే 6 గ్యారంటీలు మోసపూరితమైనవి అని కాంగ్రెస్ పాలన ఒక పిచ్చి తుగ్లక్ పాలన లా ఉందని బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీచేసిందనిచెప్పుకుంటుందని ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఈసారి జరగబోయే ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆమనగల్ పట్టణ కేంద్రంలో సి.సి.రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వాటర్ వసతి తమ సొంత డబ్బులతో త్వరలోనే పనులకు శ్రీకారం చేయడం జరుగుతుందని అమనగల్ కాలనీవాసులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ హామీ ఇవ్వడం జరిగింది. అట్టి అభివృద్ధి పనులకు ఈరోజే తక్షణమే భూమి పూజ చేసి ప్రారంభించాలని కాలనీ ప్రజలకు తెలియజేస్తూ బిజెపి పాలనలో కంపు కంపు గా తయారైన డ్రైనేజీ నిర్మాణానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆమనగల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చేయడం జరుగుతుంది ఉప్పల వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆమనగల్ పట్టణ ప్రజలు తదితరులు ఉన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...



**-నివాళులర్పించిన తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 3**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో శనివారం రోజు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి ఉపాధ్యాయురాలుగా ఆడపిల్లలు చదువుకై స్త్రీల స్వేచ్ఛ హక్కు కోసం సావిత్రిబాయి చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్టరేట్ అవార్డు గ్రహీత సామాజిక వేత డా. ర్యాకల శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శి నరేందర్ , ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ , వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ , మహ్మద్ గాలిబ్బి యాకూబ్ , బొమ్మకుపు రామకృష్ణ , లక్ష్మీ బాలరాజు , బిట్కూరి మహేష్ , వరిగంటి మానస నాగరాజు , షేక్ అహ్మద్ , గ్రామపంచాయతీ సిబ్బంది , అగ్రికల్చర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి ఘనంగా వసంతోత్సవం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి / 3 /** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామికి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. నేటి సాయంకాలం శ్రీ వారిని గరుడ వాహనం మీద అధిరోహింప చేసి ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులను సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం...




**చందుర్తి మండలం జనవరి 03 (మన వార్త)** భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మర్రిగడ్డ ఎస్ సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది.ని ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే కి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా పుష్పాలతో నివాళులు అర్పించడం జరిగింది. బాలిక విద్యాభివృద్ధి కోసం, బలహీన వర్గాల విద్య కోసం కృషి చేయడమే కాకుండా స్త్రీల హక్కుల కోసం మరియు సమాజంలోని అసమానతలపై సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని ప్రధానోపాధ్యాయులు భార్గవి గారు విద్యార్థులకు వివరించారు. వారిని విద్యార్థులు ప్రేరణగా తీసుకొని చదువులో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భార్గవి, రామస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన సేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

**-వేములవాడ పట్టణంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి జింక శ్రీధర్...**

**వేములవాడ జనవరి 03 (మన వార్త)** బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే




195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. కుల, లింగ వివక్షల మధ్య మహిళలకు విద్య అందించేందుకు ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆమె జీవిత చరిత్రను తెలుసుకుని స్ఫూర్తి పొందాలని అన్నారు. అలాగే విద్యనే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమని, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో పూలే దంపతుల స్ఫూర్తిని అందించడం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రి పూలేల విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి.రాజరత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, హమీద్ పిడి, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత గోడ పత్రికల ఆవిష్కరణ...

**-జనవరి 5 నుండి 9 వరకు రోడ్ సురక్షా అభియాన్...**

**-ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 3.** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనల మేరకు తేదీ 5 జనవరి 2026 నుండి 9 జనవరి 2026 వరకు రోడ్ సురక్షా



అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి , అధ్యక్షులు జిల్లా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ఎ. జయ రాజు , మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా , ప్రత్యేక అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనలమేరకు 5.1.2026 నుండి 9.1.2026 వరకు రోడ్ సురక్షా అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ఎ. జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, ప్రత్యేక అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత రహదారి భద్రతపై ఏర్పాటు చేసిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యాక్రమములో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్, యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి కె. చండీశ్వరి దేవి పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రహదారి భద్రత, చట్టాలపై న్యాయ సేవ సంస్థ జిల్లా వ్యాప్తంగా జిల్లా ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ మరియు వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు చైతన్య కార్యాక్రమాలు నిర్వహిస్తామని, ప్రతీ ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడిపి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని లేదంటే ప్రమాదాలకు గురి అయ్యి తమ విలువైన జీవితాలను నష్ట పరుచుకోకూడదని తెలిపారు.. ఈ కార్యాక్రమంలో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ , జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి , ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ , యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి కె. చండీశ్వరి దేవి పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రహదారి భద్రత , చట్టాలపై న్యాయ సేవ సంస్థ జిల్లా వ్యాప్తంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ , ట్రాఫిక్ వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు చైతన్య కార్యాక్రమాలు నిర్వహిస్తామని , ప్రతీ ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడిపి , ట్రాఫిక్ రూల్స్ పాటించాలని..లేదంటే ప్రమాదాలకు గురి అయ్యి తమ విలువైన జీవితాలను నష్ట పరుచుకోకూడదని వారు తెలిపారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**మందమర్రి, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):**సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు నివాళులర్పించారు. అనంతరం యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ, స్త్రీ అభ్యుదయవాది, సంఘసంస్కర్త, సత్య శోధక మండలి సహ వ్యవస్థాపకురాలు, స్త్రీ విద్య, హక్కులకు కృషి చేసిన వీర వనిత, సామాజిక రుగ్మతలపై పోరాడి, అణగారిన వర్గాలకు అండగా నిలబడిన సావిత్రిబాయి పూలే సేవలను స్మరిస్తూ మహిళల పట్ల వివక్ష నెలకొడిన ఆరోజుల్లోనే మహిళల హక్కుల కోసం కృషి చేస్తూ, ఈ దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టిన వారి స్ఫూర్తితోనే ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. పూలే దంపతుల ఆశయాలను కొనసాగిస్తూ బీసీల హక్కుల కోసం పోరాడుతామని, బీసీలకు విద్య, ఉద్యగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు సాధించినప్పుడే వారి కల సాకారం అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల హక్కుల కోసం వెనుకబడిన బీసీ వర్గాలకు రక్షణ కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, తడిగొప్పుల రవిరాజా, మడ్డి వేణుగోపాల్ గౌడ్, ఎండి కలీం, నల్లగొండ రమేష్, జె సత్యనారాయణ, చింతల రమేష్, నాగరాజు, అయాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి 'జనం బాట' కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ....



**వేములవాడ జనవరి 03 (మన వార్త)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత నిరాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగానిఈ నెల 6, 7 తేదీల్లో జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ జాగృతి 'జనం బాట' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు.నిఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు మాట్లాడుతూ, 'జనం బాట' కార్యక్రమం ద్వారా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారత, సామాజిక న్యాయం, తెలంగాణ సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో ప్రజలతో విస్తృతంగా చర్చ జరగనుందని పేర్కొన్నారు.నికల్వకుంట్ల కవిత పర్యటనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజల్లో నూతన ఉత్సాహం నెలకొందని, 'జనం బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.నిఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ నరేష్ ప్రజావతి, జిల్లా నాయకులు పూసల వినయ్ కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, ఉప అధ్యక్షులు గర్రెపెల్లి సాయి కుమార్ , మరియు జనరల్ సెక్రెటరీ బూర శ్రీకాంత్, జాగృతి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విరభాత్తినీ రమేష్ , తంగలపల్లి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, తంగలపల్లి నానా నాగరాజు, చింతకుంట రంజిత్ మరియునికార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య అవగాహన కల్పించాలి -వైద్య పరీక్షలు నిర్వహించాలి

**-వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, జనవరి - 03 (మన వార్త)** జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో



ఇంచార్జి కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నిఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, టీబీ, కుష్టు తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు అందిస్తున్నారో ఆరా తీశారు. టీబీ, కుష్టు నిర్ధారణకు కావాల్సిన కిట్లు, మందుల పై ఆరా తీశారు. నిసిటీబీ, కుష్టు వ్యాప్తితోహా కలిగే ఇబ్బందులు, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.నిజిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు. నిసమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి డీసీహెచ్ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ ఓటర్ లిస్టులో భారీగా అవకతవకలు బిజెపి జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి



**కల్వకుర్తి.జనవరి 3. మన వార్త ప్రతినిధి.**కల్వకుర్తి మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఓటర్ లిస్ట్ ముసాయిదాలో భారీగా అవకతవకలు జరిగాయని పూర్తిగా తప్పుల తడకలా ఉందని స్థానిక బిజెపి నాయకులు ఆరోపించారు శనివారం నాడు కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని విడుదల చేసినఓటర్ లిస్టు ముసాయిదాలో ఒక వార్డులో 10 వార్డులకు సంబంధించిన ఓట్లను బలవంతంగా కలిపారని కల్వకుర్తి పట్టణంలోని ప్రతి వార్డులో పట్టణానికి చెందిన అన్ని వార్డుల ఓటర్లను కొన్ని కలిపారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు దగ్గర ఉండి తమనాయకులకు అనుకూలంగా ఓటర్ లిస్టులను తయారు చేశారని దీనికి కొంతమంది అధికారులు వంత పాడారని ఓటర్ లిస్టు ముసాయిదాను పూర్తిగా తొలగించి ఏ వార్డులోని ఓటర్లను అ వార్డులోనే ఉండేలా చూడాలని అలాగే కొందరు బిఎల్వోలు అధికార పార్టీకిఅనుకూలంగాపనిచేస్తున్నారని అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద,సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్,పెద్దారి విజయ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుశీడోజు గంగాధర్, మిరియాణం శ్రీకాంత్,నరేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిలాష్ గౌడ్,పట్టణకోశాధికారిలక్ష్మీనరసింహ,సాయి,వంశీ, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవలో మహిళల హక్కుల కోసం మహిళలను చైతన్యపరిచిన సావిత్రిబాయి పూలే

**-రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధవాలే) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్...**

**మందమర్రి, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):**సామాజిక సేవలో మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే మహిళలను



చైతన్యపరిచారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధవాలే) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ శనివారం కేక్ కట్ చేసి, మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం తుంగపిండి రమేష్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్రలోని సతారా జిల్లా నయగాం గ్రామంలో జన్మించారని అన్నారు. భారతదేశంలో దళితులు అనగారిన వర్గాల మహిళలపై ఎన్నో కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా మహాత్మ జ్యోతిబాపూలే తన జీవిత భాగ్యస్వామి అయిన సావిత్రిబాయి పూలేను చదివించి భారతదేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు విద్యకు దూరంగా ఉండకూడదని ఆమె తన సొంత ఖర్చులతో మహిళా పాఠశాలలను నిర్మించారని తెలిపారు. అగ్రవర్ణ కులస్తులు ఎన్ని అవమానాలు పరిచిన కృంగిపోకుండా వాటిని ఎదుర్కొని తన కర్తవ్యాన్ని నిర్వహించారని తెలిపారు. సామాజిక సేవలో మహిళల హక్కుల కోసం మహిళలను చైతన్యపరిచి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విద్యే శక్తి విద్యే విముక్తి అని ధైర్యంగా చాటి చెప్పి, విద్య చరిత్రలో ఆమె ఒక మైలురాయి అని అన్నారు. వితంతు వివాహాలకు మద్దతును తెలిపారని, బాల్యవివాహాల వంటి అమానీయా సంప్రదాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు. సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలే కాకుండా ఒక రచయిత్రి, ఆమె ఒక సామాజిక యోధురాలు అని అన్నారు. 1897లో ప్లేగు మహమ్మారి వచ్చినప్పుడు తన ప్రాణాలను పణంగా పెట్టి రోగులను తన భుజాలపై ఆశ్రయ కేంద్రాలకు తీసుకువెళ్లారని, ప్రజాసేవలోనే ఆమె ప్రాణాలను సైతం త్యాగం చేశారని తెలిపారు. మహిళా సాధికారత, సమానత్వం, సామాజిక న్యాయం గురించి దానికి బలమైన పునాది వేసింది సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీనిరాష్ట్ర కార్యదర్శి గుడికందుల తిరుపతి, నిజిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్, నిజిల్లా ఉపాధ్యక్షులు గరిగే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి దర్శనాల వెంకటస్వామి, జిల్లా నాయకులు పులిపాక శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్, నాయకులు ఉప్పలేటి శంకర్, కొప్పుల సంజీవ్, రాధారపు శంకర్, భారతపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):** సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నిఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి, రామకుమారి, లక్ష్మీదేవి, శ్రీలత, లావణ్య, కరుణ, ఇందిరలను శాలువాలతో సన్మానించారు. నికార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూనిఅణగారిన జీవితాల్లో అక్షర జ్యోతులు నింపాలనే మహోన్నత లక్ష్యంతో 175 సంవత్సరాల క్రితం సమాజానికి ఎదురొడ్డి బాలికల విద్య కోసం పాఠశాలను స్థాపించిన మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే అని చెప్పారు. చదువు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చే శక్తిగా మారాలని అన్నారు. సావిత్రి భాయ్ పూలే స్ఫూర్తితో ఎన్ని అవాంతరాలు ఎదురైనా చదువును వదలకుండా ముందుకు సాగాలని, చదువొక్కటే మనిషిని శక్తివంతుణ్ణి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేశాచార్య,ఐలయ్య,వీరాచారి, శ్రీనివాస్,సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ,సంరక్షణ అవగాహన సదస్సు...



**–హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 3** నిమహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం ద్వార ఏర్పాటుచేసిన పోష్ యాక్ట్ పని ప్రదేశాల్లలో మహిళలకు రక్షణ , సంరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి డిపార్ట్మెంట్ లో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ. మరియు లోకల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేయకపోతే ఒక వారంలో అన్ని ఐసిసి , ఎల్ సిసి కమిటీ లు ఏర్పాటు చేసి ఈ పోష్ యాక్ట్ గురించి ప్రతి ఉద్యోగికి తెలిసి ఉండాలని..జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత. యూనిట్ ఆఫీసులలో మండలాలలో . గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని. తెలియజేశారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగికి సమస్య వచ్చినప్పుడు ఎక్కడ పిర్యాదు చేయాలని ఎన్ని రోజుల్లో పిర్యాదు చెయ్యాలి అనేది తెలిసి ఉండాలని , అధికారి నుండి అటెండర్ వరకు ఈ పోష్ యాక్ట్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ మాట్లాడుతూ పని ప్రదేశాల్లలో మహిళలకు ఇబ్బందులు కలిగినట్లయితే 3 నెలల లోపు కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. లోకల్ కంప్లైంట్ కంప్లైంట్ జిల్లా చైర్ పర్సన్ ప్రమీల , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయ శ్రీ , సీఈవో శోభారాణి , జిల్లా డీఎంఎచ్ ఓ. మనోహర్ , జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది.హ , ఐడిఓసి కార్యాలయ కాంప్లెక్స్ అన్ని శాఖల మహిళా , పురుష ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కి నోచుకోని అమనగల్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి. జనవరి 3. మన వార్త ప్రతినిధి.** ఆమనగల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ బస్తీబాట కార్యక్రమాన్ని గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ పత్య నాయక్ ఆధ్వర్యంలో అమంగల్ మున్సిపాలిటీ 12వ వార్డు లో నాగిల్ల జగన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పుల వెంకటేష్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్ మున్సిపాలిటీనీ పరిపాలించిన బిజెపి కాని కాంగ్రెస్ కాని ఆమనగల్ పట్టణాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నారని ఈ రెండు సంవత్సరాల నుంచి పరిపాలించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ ఆమనగల్ మున్సిపాలిటీ పట్టించుకున్న పాపాన పోలేదని కేవలం ఎన్నికల కోసమే ఎన్నికల వరకే ఆమనగల్ మున్సిపాలిటీ ప్రజలను వాడుకుంటూ ఆమనగల్లు పరిపాలన భ్రష్టు ప్రకటించారని ఉప్పల వెంకటేష్ మాట్లాడడం జరిగింది. వచ్చే మున్సిపాలిటీ ఎలక్షన్లో ఆమనగల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పాలకవర్గాన్ని ఎన్నుకుంటే డంపింగ్ యార్డ్ ఇంటింటి నల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలు పరిష్కరిస్తామని గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ మరియు పార్టీ శ్రేణులతో కలిసి ఉప్పల వెంకటేష్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ మెంబర్ సాయిలు, యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, వరికుప్పల గణేష్, జంతుక కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం. యాదయ్య, వడ్డే మోని శివకుమార్, ఏనుముల. రమేష్, ఆంజనేయులు యాదవ్, పంతు నాయక్,శ్రీకాంత్ నాయక్, ముజాహిద్, సత్తార్, రాములు, అప్రోచ్,శంకర్ నాయక్,శివ, లలితమ్మ, విమలమ్మఏ.ఎం.సి. మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, మహేష్ నేత, గణేష్ నాయక్,లండం. యాదగిరి, దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ సంధ్యారాణి



**వాజేడు జనవరి 3 మనవార్త** చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ అనుముల సంధ్యారాణి స్థానిక పోలీస్ స్టేషన్ పేరూరు ఎస్సై. కృష్ణప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రోజున సర్పంచ్ సంధ్యారాణి తో ఉపసర్పంచ్ జైని ప్రసన్న, వార్డ్ సభ్యులు బాగుతూ ప్రభాకర్,ఇర్ప సత్యనారాయణ గ్రామస్తులు గోగు తిరుపతిరావు,చిలకమర్తి తిరుపతయ్య, గోగు నర్సింహారావు,దుర్గం నవీన్,జీడీ శంకర్,జిమడా అంజయ్య, బాగుతూ సంతోష్,యాగ్గడి కిషోర్,దొంగిరి గట్టయ్య, బాగుతూ బాబు, దొంగిరి సంజీవ్, గజ్జల సమ్మయ్య, జనగాం శ్రీను, బుద్దే శేఖర్ పాల్గొన్నారు.
చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ అనుముల సంధ్యారాణి స్థానిక పోలీస్ స్టేషన్ పేరూరు ఎస్సై. కృష్ణప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రోజున సర్పంచ్ సంధ్యారాణి తో ఉపసర్పంచ్ జైని ప్రసన్న, వార్డ్ సభ్యులు బాగుతూ ప్రభాకర్,ఇర్ప సత్యనారాయణ గ్రామస్తులు గోగు తిరుపతిరావు,చిలకమర్తి తిరుపతయ్య, గోగు నర్సింహారావు,దుర్గం నవీన్,జీడీ శంకర్,జిమడా అంజయ్య, బాగుతూ సంతోష్,యాగ్గడి కిషోర్,దొంగిరి గట్టయ్య, బాగుతూ బాబు, దొంగిరి సంజీవ్, గజ్జల సమ్మయ్య, జనగాం శ్రీను, బుద్దే శేఖర్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



**సిద్దిపేట జిల్లా, జనవరి 3,( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామం లో సావిత్రిబాయి పూలే జయంతి గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భవాని, బాలకిషన్, ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్, మాజీ ఎంపీపీ పందు గౌడ్, మార్కుక్ మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య,10 వార్డ్ మెంబర్ కొండనొల్ల నరేష్, వార్డ్ మెంబర్ శ్రీనివాస్, రాజేష్ గౌడ్,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సామాజిక సేవలు,మహిళా విద్యాభివృద్ధికి చేసిన కృషిని పలువురు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నీలోఫర్ సుల్తానా..




**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):** ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జమ్మికుంట కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు సుల్తానా ను గుర్తించి అడిషనల్ కలెక్టర్ సన్మానించారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ లో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పదిమంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. ఇందులో జమ్మికుంట కస్తూరిబా గాంధీ పాఠశాలలో పిజిసిఆర్టి ఫిజిక్స్ గా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నీలోఫర్ సుల్తానా ను ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీ వకాడే, జి సి డి ఓ కృపారాణి ఆధ్వర్యంలో సన్మానించారు. దీనికి జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థి నుంచి రాష్ట్ర యువజన నాయకుడిగా చంద్రశేఖర్..

**–ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్కియాలజీ విభాగం సన్మాన కార్యక్రమం..**

**ఇల్లంతకుంట,జనవరి 03 (మన వార్త ప్రతినిధి);** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని ఆర్కియాలజీ విభాగంలో ఎంఏ రెండవ సంవత్సరం చదువుతున్న ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన మారవేణి చంద్రశేఖర్ యాదవ్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఆర్కియాలజీ విభాగం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కియాలజీ విభాగం సిబ్బంది మాట్లాడుతూ విద్యా రంగంతో పాటు సామాజిక సేవల్లోనూ చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగి వికలాంగుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని చంద్రశేఖర్ యాదవ్‌కు ఆకాంక్షలు తెలిపారు.



## మానవత్వం చాటుకున్న టీచర్ జ్యోతి–ఇల్లు కాలిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీచర్




**సిద్దిపేట జిల్లా జనవరి 3, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబం దేశమైన మల్లయ్య కుటుంబానికి, శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా టీచర్ జ్యోతి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు, ఈ సందర్భంగా టీచర్ జ్యోతి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని మా వంతు చిరు సహాయంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలవడం జరిగిందని ఇంకా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించేవారు కుటుంబానికి అండగా నిలవాలని కోరారు కాగా టీచర్ వృత్తిలో కొనసాగుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీచర్ జ్యోతిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్రం, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, కార్యదర్శి సిద్దేశ్వర్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త,మహనీయుల ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి,కో కన్వీనర్ కనకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసు అధికారి పోచగౌడ్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**గజ్వేల్ జనవరి 03 మన వార్త ప్రతినిధి** వర్గల్ మండలం గౌరారం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పోచగౌడ్ చక్కటి సేవలు అందించినశీదూకు గాను తెలంగాణ పోలీసు విభాగం తరపున ఉత్తమ సేవా పథకం అవార్డు దక్కింది. ఈ మేరకు ఆయన రాష్ట్ర హోంశాఖ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్ నుండి అవార్డు అందుకున్నారు. ఈ క్రమంలో శనివారం గౌరారం కాంగ్రెస్ నేత తాళ్ళ భాను గౌడ్ ఆధ్వర్యంలో నేతలు పోచగౌడ్ ను ఘనంగా సత్కరించారు. అయితే భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, నేతలు కరుణాకర్ గౌడ్, బోర్క నర్సింలు, నర్సింలు గౌడ్, ప్రవీణ్, మల్లేష్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం కావాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 3** మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునఃపరిశీలన చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు మినీ మీటింగ్ హల్ లో కలెక్టర్ , ఎస్పీ ఆకాంక్షశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, పోలీస్ , మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలని , అందువల్ల ఈ నెల 1 న మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్లు , బి ఎల్ ఓలు , వార్డ్ ఆఫీసర్లు పునః పరిశీలన చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితా ఈసీఐ ఆదేశాలకు మేరకు తయారు చేయాలన్నారు. ఆయా వార్డుల వారిగా రూపొందించిన ఓటరు జాబితాలో ఓటర్ల వివరాలు ఇంటి నెంబర్ల ప్రకారం ఉన్నాయో లేదో చూడాలన్నారు. ఒక వార్డు లోని కుటుంబ సభ్యులు అదే వార్డులో ఉండేలా చూడాలని , ఒక వార్డులో నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ ఓటర్లు లేకుండా చూడాలని , మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన రిటర్నింగ్ అధికారులు చురుకుగా , పూర్తి అవగాహనతో ఉండేవారిని ఎంపిక చేయాలని అన్నారు. ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో సవరణకు అవకాశం లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు , ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని , అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని , జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. నినిఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఎలక్షన్ పోలీస్ అధికారులు శాంతి భద్రతల విషయంలో షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నినిఈ కార్యక్రమం లో అడిషనల్ యస్.పి లక్ష్మీనారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కౌకూర్ ధరణి ఎన్‌క్లేవ్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పరిశీలన

**-శాశ్వత డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి అడుగులు: మైనంపల్లి హనుమంత్ రావు...**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 3 మన వార్త:**మైనంపల్లి హనుమంత్ రావు దూరదృష్టి గల నాయకత్వంలో, కౌకూర్‌లోని ధరణి ఎన్‌క్లేవ్ కాలనీలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించారు. కాలనీలో 300 డయా మెయిన్ అవుట్‌ఫ్లో లైన్‌తో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు చేపట్టగా, ఈ పనులు పూర్తయితే రాబోయే రోజుల్లో డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.నిఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, గతంలో మైనంపల్లి హనుమంత్ రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ధరణి ఎన్‌క్లేవ్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు, సుమారు నాలుగు నెలల క్రితం కౌకూర్ వైపు వెళ్లే అప్రోచింగ్ రోడ్డును సీసీ రోడ్లతో అనుసంధానం చేయడం కూడా విజయవంతంగా పూర్తయ్యిందని గుర్తు చేశారు.కాలనీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులన్నీ మైనంపల్లి హనుమంత్ రావు నిరంతర సహకారం, చొరవ ఫలితంగానే సాధ్యమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ధరణి ఎన్‌క్లేవ్ కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రజలతో కలిసి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాజ్, శ్రీను, తివారి, ఆనంద్, దేవేందర్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

## ఆదివాసులు విద్యారంగంలో ముందుకు రాణించాలి

**-గొండ్వాన న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి...**
**-రాష్ట్ర పూనెం సాయి..**



**వెంకటాపురం జనవరి 3 మనవార్త** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున కొమరం భీమ్ కాలనీలో ఆదివాసులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం పాల్గొని మాట్లాడుతూ. ఆదివాసీల్ని విద్యా రంగంలో ముందుకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా గొండ్వాన లా కాలేజి ఏర్పాటు చేస్తే ఆదివాసులు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఆదివాసులు ఉన్నత విద్యల కోసం ఆర్థికంగా పెట్టలేక చదువుకోవాలంటే వెనకడుగు వేస్తున్నారని,అలా ఏజెన్సీ గ్రామాలలో ఎంతోమంది నిరుద్యోగులు మిగిలిపోతున్నారని అన్నారు.అలాగే ఆదివాసులకు వారి యొక్క హక్కులు చట్టాలను తెలుసుకోవాలంటే ఖచ్చితంగా భద్రాచలం కేంద్రంగా లా కళాశాల ఏర్పాటు చేయాలని,ఇందులో భాగంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మరో కొత్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహన దారులకు హెల్మెట్ ధరించడంపైన అవగాహన కార్యక్రమం




**సిద్దిపేట జిల్లా జనవరి 3, మన వార్త ప్రతినిధి** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని శనివారం సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించడం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం తోపాటు హెల్మెట్ పెట్టుకుని బైక్ ర్యాలీ డీటీఓ కార్యాలయం నుండి నర్సాపూర్ క్రాస్ రోడ్ వరకు నిర్వహించడం జరిగింది. నివేములవడ కామన్ రోడ్ దగ్గర హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహన దారులకు జరిమానా విధిస్తూ, రోడ్ భద్రత కు సంబంధించి అవగాన పత్రాలను కూడా పంపిణీ చేయడం జరిగింది .నిప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి అని ప్లకార్డ్ లు ప్రదర్శిస్తూ స్కూల్ పిల్లలతో సిద్దిపేట పాత బస్ స్టాండ్ నుండి విక్టరీ టాకీస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ,మాట్లాడుతూ నిప్రతి వాహనదారుడు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటిస్తూ సిద్దిపేట జిల్లాని ప్రమాద రహిత జిల్లాగా మార్చుదామని పేర్కొన్నారు.ప్రతి ద్వి చక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే తలకు గాయం కక్కుండా కాపాడుతుందని చెప్పారు.నివాహనదారులతో రహదారి భద్రత ప్రమాణం చేయించడం జరిగింది.ఈ మాసోత్సవల్లో ఎంవీఐ శంకర్ నారాయణ ,ఏఎంవిఐ శ్రీకాంత్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ రవీందర్,హోమ్ గార్డ్స్ అష్రఫ్,వెంకటేష్, రామేశ్వర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు..

**-మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 3** శనివారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.నిఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నినిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా కు పెద్ద పీట వేసిదని, మహిళలు విద్యా వంతులు అయితే ఆ కుటుంబము అన్ని విధాలుగా మంచిగా ఉంటుందని అన్నారు. మహిళలు సావిత్రి భాయి పూలేను ఆదర్శం గా తీసుకోవాలన్నారు.నినిఉత్తమ విద్యా బోధనలు అందించిన మహిళా ఉపాధ్యాయనియులకు సన్మానం చేశారు.నినిఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, బీసీ వెల్ఫేర్ అధికారి సాహితి, విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా స్వర్ణలత




**మల్యాల, జనవరి 03(మన వార్త ప్రతినిధి)**మల్యాల మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మండల కేంద్రానికి చెందిన భూక్య స్వర్ణలతకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు దక్కింది. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పలువురికి ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించారు. ఈ క్రమంలో శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా స్వర్ణలత ఈ అవార్డును అందుకున్నారు. దీంతో మండల విద్యాధికారి జయసింహారావుతో పాటు, ఉపాధ్యాయులు, పలువురు స్థానికులు ఆమెను అభినందించారు.

## కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక తనిఖీ



**సిద్దిపేట జిల్లా, జనవరి 3,( మన వార్త ప్రతినిధి )** కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కొమురవెల్లి జాతర నేపథ్యంలో ప్రతి ఆదివారం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.నిఅటెండెన్స్ ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓపి రిజిస్టర్ రాయడంలో పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీసి సిబ్బంది, మెడిసిన్, పరీక్షలకు సంబంధించి ఎలాంటి సదుపాయాలకైన డిఎం అండ్ ఎచ్ ఓ దృష్టికి తీసుకురావాలని పిఎచ్ సి కి వచ్చే రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఫార్మసీ స్టోర్ కి వెళ్ళి మందులు తనికి చేశారు. కాలం చెల్లిన మందులు వాడకూడదని అన్ని మందులు ఎక్కువ మొత్తంలో ఉండాలని తెలిపారు. పి ఎచ్ సి లో శిక్షణ కోసం వచ్చిన నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ పుస్తకాల్లో చదివిన జ్ఞానాన్ని నేరుగా చూస్తూ మంచి శిక్షణ పొందాలని ప్రజలకు మంచి వైద్యం అందించాలని తెలిపారు.

## సైబర్ క్రైం పట్ల అవగాహన కలిగించే ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం

**-వేములవాడ రూరల్ మండల గ్రామాలలో అవగాహన...**
**-ఎస్సై వెంకట్రాజంని గ్రామాలలో సైబర్ మీద అవగాహన కోసం పోస్టర్ల అంటివేత....**



**వేములవాడ జనవరి 03 మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా లో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణా సైబర్ క్రైమ్ వారి ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం లో భాగంగా పోస్టర్ల తో అవగాహన,ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ రాజశేఖర్ మండలం లోని వట్టెల, ఫాజుల్ నగర్, తూర్కాషినగర్, నమిలిగుండుపల్లి, నూకలమర్రి, చెక్కపల్లి మరియు ఎదురుగట్ల గ్రామాలలో వ్యాపార సంస్థలు, బస్టాండ్ కూడళ్ళు, పాఠశాలలు,షాపింగ్ మాల్స్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సైబర్ క్రైం నివారణపై పోస్టర్లను అంటించారు.నిఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ,ఏపీకే ఫైల్స్ స్కామ్ ప్రస్తుతం అధికంగా జరుగుతుంది అని ఎవరు కూడా ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు అని ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ దుర్వినియోగం వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ క్రైం నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే మోసాలను అరికట్టవచ్చని తెలిపారు.నిఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, వినయ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి నూతన దిశ చూపుతున్న అంగడి కిష్టాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి




**సిద్దిపేట జిల్లా,జనవరి 3,( మన వార్త ప్రతినిధి )**మర్కుక్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగడికిష్టాపూర్‌లో ప్రీ ప్రైమరీ స్టాల్, నూతన లైబ్రరీ మెగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ అధ్యక్షతన ఘనంగా ఏర్పాటుచేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకట రాములు, హాజరయ్యారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై నిబద్ధత స్పష్టంగా కనిపించిందనీ నిప్రీ ప్రైమరీ స్టాల్ ప్రారంభం చిన్నారుల విద్యకు బలమైన పునాది వేయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.చిన్న వయసులోనే పిల్లలకు ఆటలతో కూడిన అభ్యాసం అందించడం ద్వారా మేధస్సు, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు మెరుగుపడతాయనీ. అలాగే నూతనంగా ప్రారంభించిన లైబ్రరీ విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించి, జ్ఞానవిస్తరణకు దోహదపడుతుందన్నారు.పుస్తకాలతో మమేకమయ్యే అలవాటు విద్యార్థులను భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందనీ అభిప్రాయపడ్డారు.నిఅదేవిధంగా మేఘా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ద్వారా పిల్లలకు పోషకాహారం ప్రాధాన్యతను తెలియజేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల పని తీరుకు నిదర్శనగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమాలు విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, జీవన నైపుణ్యాలతో ముడిపెట్టేలానిరూపుదిద్దుకున్నాయనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను నిజిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకట రాములు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేశ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన విద్యార్థులు



**-అభినందించిన సర్పంచ్ నికిత...**

**పెబ్బేరు.జనవరి 03( మన వార్త ప్రతినిధి)** వై శాఖపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న జె,హర్షిత,పి హర్షిత అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కే,ఎన్ నికిత శాలువాతో సన్మానించి అభినందించారు. ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో జె,హర్షిత పి,హర్షిత తక్కువ సమయంలో ఉత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ జనగాం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మా పాఠశాలకు జాతీయ స్థాయిలో నిలిపే విధంగా మా విద్యార్థులు కృషి చేస్తారని వారన్నారు.

## హుజురాబాద్ లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు..



**జమ్మికుంట/హుజురాబాద్,జనవరి 03( మన వార్త ప్రతినిధి):**భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే 195 వ జయంతి వేడుకలను పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళా టీచర్లను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా పూలే సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయ మని అన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, పూలే జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్, సందెల్ల వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల నరేష్, రాజేష్, సందీప్, రాజేందర్, బీమోజు సందానందం,బండారి సదానందం, సొల్లు సునీత, నాగమణి, సమ్మయ్య ముదిరాజ్, మార్తరవీందర్ , ఖాలీద్ హుస్సేన్, గడప రాజు, రవీందర్, వేణుగోపాల్, వేల్పుల రత్నం, ఉపాధ్యాయురాలు దేవిక, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్లీ మెగాఫోన్ పట్టనున్న ప్రదీప్ రంగనాథన్..



**-హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి...**

**చెన్నై** తమిళ యువ సంచలనం ప్రదీప్ రంగనాథన్ పేరు ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో మారుమోగుతోంది. లవ్ టుడే సినిమాతో యూత్ ఐకాన్‌గా గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్, ఆ తర్వాత నటుడిగా వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. దర్శకుడిగా మాత్రమే కాకుండా హీరోగానూ తనదైన ముద్ర వేసిన ఆయన, ఇప్పుడు మరోసారి మెగాఫోన్ పట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.నిఇప్పటివరకు యువతను ఆకట్టుకునే ప్రేమకథలతో ప్రేక్షకులను మెప్పించిన ప్రదీప్, ఈసారి పూర్తిగా భిన్నమైన కథను ఎంచుకున్నారని సమాచారం. తొలిసారిగా పూర్తి స్థాయి సైన్స్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో తన దర్శకత్వ పరిధిని మరింత విస్తరించాలనే ఆలోచనలో ఉన్నారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.నిఈ చిత్రంలో ప్రదీప్ సరసన టాలీవుడ్ లక్కీ బ్యూటీ మీనాక్షి చౌదరి కథానాయికగా నటించనుంది. వరుస అవకాశాలతో దూసుకుపోతున్న మీనాక్షికి, ఈ సినిమా కెరీర్‌లోనే కీలక మలుపుగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఆమెకు లభించిన పాత్ర ప్రత్యేకంగా ఉండబోతుందనే చర్చ సాగుతోంది.నిప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. వచ్చే మార్చి నెలలో చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లి, ఒకే లాంగ్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తి చేయాలని దర్శకుడు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారట. ప్రదీప్ గత చిత్రాలతో పోలిస్తే ఈ సినిమా పూర్తిగా డిఫరెంట్‌గా ఉండబోతుందని, వినోదంతో పాటు ఊహించని మలుపులు, థ్రిల్ కలిగించే సైన్స్ ఫిక్షన్ అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది.

## కొత్త 'డాన్' రెడీ రణ్‌వీర్ ప్లేస్‌లోకి హృతిక్ రోషన్?




**ముంబై** బాలీవుడ్‌లో ఐకానిక్ క్రైమ్ థ్రిల్లర్ శ్రేణిగా గుర్తింపు పొందిన 'డాన్' చిత్ర సిరీస్‌పై తాజాగా సంచలన వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ పాత్రను అమితాబ్ బచ్చన్, ఆ తర్వాత షారుఖ్ ఖాన్ పోషించగా, తాజా భాగమైన 'డాన్ 3'లో కొత్త హీరో ఎవరనే అంశంపై భారీ చర్చ జరుగుతోంది. మొదట ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ నటిస్తారని ప్రచారం జరిగినప్పటికీ, అనివార్య కారణాలతో ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం.నిఈ నేపథ్యంలో రణ్‌వీర్ స్థానంలో హృతిక్ రోషన్ పేరు బలంగా వినిపిస్తోంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ పాత్ర కోసం హృతిక్‌తో చర్చలు జరుపుతున్నారని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో హృతిక్ నటించిన చిత్రాలు మంచి గుర్తింపు తెచ్చుకున్న నేపథ్యంలో, ఈ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రావొచ్చనే అంచనాలు పెరుగుతున్నాయి.నియాక్షన్, స్టైల్, గ్లామర్‌కు కేరాఫ్‌గా నిలిచిన హృతిక్ రోషన్ 'డాన్' పాత్రకు పూర్తిగా న్యాయం చేయగలడని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఆయన చేసిన యాక్షన్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించడంతో పాటు అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అదే తరహాలో 'డాన్ 3'లో హృతిక్ కనిపిస్తే ఈ ఫ్రాంచైజీకి కొత్త ఊపొస్తుందని అంటున్నారు.నిప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడకపోయినా, హృతిక్ రోషన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఈ ఏడాదిలోనే చిత్ర షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ తర్వాత 'డాన్' పాత్రలో హృతిక్ రోషన్ కనిపిస్తే, అది బాలీవుడ్‌లో మరో చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఐపీఎల్ నుంచి బంగ్లాదేశ్ స్టార్ ప్లేయర్ ఔట్



**న్యూఢిల్లీ** అనుకున్నదే అయింది. తీవ్ర విమర్శలు, ఆందోళనలు, రాజకీయ-సామాజిక పరిణామాల నడుమ బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఐపీఎల్ నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మత అల్లర్లు, హింసాత్మక ఘటనల నేపథ్యంలో అతడిని ఐపీఎల్‌లో ఆడించకూడదన్న డిమాండ్లు పెద్ద ఎత్తున రావడంతో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి విడుదల చేయాలని కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.నిబంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, అక్కడి రాజకీయ అస్థిరత కారణంగా ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్ల ప్రాతినిధ్యంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ నడిచింది. ఈ నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించిన బీసీసీఐ, ముస్తాఫిజుర్‌ను కొనసాగించడం సముచితం కాదని నిర్ణయించింది. అతడి స్థానంలో మరో ఆటగాడిని జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించింది. ఈ నిర్ణయం ఐపీఎల్ చరిత్రలోనే అరుదైన, సంచలనాత్మక పరిణామంగా మారింది.నిఇటీవల నిర్వహించిన ఐపీఎల్ 2026 మినీ వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై జట్టుతో పోటీ పడి మరీ ముస్తాఫిజుర్‌ను రూ. 9.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో అత్యధిక ధరకు కొనుగోలు అయిన తొలి బంగ్లాదేశ్ ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడని అభిమానులు భావించారు. కానీ టోర్నీ ప్రారంభానికి ముందే అతడిని జట్టు నుంచి తప్పించాల్సి రావడం క్రికెట్ వర్గాల్లో షాక్‌కు గురి చేసింది.నిఈ నిర్ణయంతో కేకేఆర్ వ్యూహంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. మరోవైపు రాజకీయ పరిణామాలు క్రీడలపై ఎంత ప్రభావం చూపుతాయన్న అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే చోటు చేసుకున్న ఈ ఘటన, రాబోయే రోజుల్లో లీగ్‌పై మరింత ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అర్ష్‌దీప్ సింగ్ విజృంభణ75 పరుగులకే కుప్పకూలిన సిక్కిం




**జైపూర్** విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు ఘన విజయం సాధించింది. జైపూర్ వేదికగా సిక్కింను ఎదుర్కొన్న పంజాబ్ పది వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసింది. టాస్ గెలిచిన పంజాబ్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా సిక్కిం బ్యాటింగ్‌లో తీవ్రంగా విఫలమైంది. పంజాబ్ యువ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ విజృంభించడంతో సిక్కిం బ్యాట్స్‌మెన్ పెవిలియన్ బాట పట్టారు.నిఅర్ష్‌దీప్ సింగ్ ధాటికి సిక్కిం జట్టు కేవలం 22.2 ఓవర్లలో 75 పరుగులకే ఆలౌటైంది. తమంగ్ 13 పరుగులు చేయగా గురిందర్ సింగ్, సప్తుల్లా తలా 10 పరుగులు మాత్రమే సాధించారు. అర్ష్‌దీప్ ఐదు వికెట్లు తీసి మ్యాచ్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. సుఖ్‌దీప్, మార్కండే తలో రెండు వికెట్లు పడగొట్టగా బ్రార్ ఒక వికెట్ తీశాడు.ని76 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ బ్యాట్స్‌మెన్ ఎలాంటి ఇబ్బంది లేకుండా లక్ష్యాన్ని చేరుకున్నారు. కేవలం 6.2 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా 81 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించారు. ఓపెనర్లు హర్నూర్ సింగ్ 22 పరుగులు, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 53 పరుగులతో అజేయంగా నిలిచారు. ఈ ఘన విజయంతో పంజాబ్ జట్టు పాయింట్ల పట్టికలో తన స్థితిని మరింత బలపరుచుకుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## సావిత్రి బాయి పూలే 195 జయంతి మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**సిద్దిపేట జిల్లా, జనవరి 3, ( మన వార్త ప్రతినిధి)** సావిత్రి బాయి పూలే 195 జయంతి మహిళ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన సావిత్రి బాయి పూలే 195 జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నిముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.పూర్వకాలం గురువులు ఏమి ఆశించకుండా విద్యను బోధించేవారు. ఇక్కడికి వచ్చిన మహిళలు అందరూ అమ్మలు మీ పిల్లలు చదువుకుంటే ఎంత గోపవారు కావాలని ఆశీర్వదిస్తారో మీ పాఠశాలలలో కూడా మీ దగ్గర విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి గొప్పవారు అయ్యేలా విద్యను బోధించాలని తెలిపారు. ని్ప్రతి ఒక్క విద్యార్థి ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయి చేరుకునేలా కృషి చెయ్యాలని తెలిపారు. మీరు బోధించే ప్రతి వ్యాక్యం విద్యార్థిని ఆలోచింపజేసేలా ఉండాలని తెలిపారు. మీ దగ్గర చదివిన పిల్లలు గొప్పవాళ్ళు అయితే ఆ సంతోషం ఎంతో సంతృప్తి కలుగుతుంది.సావిత్రి బాయి పూలే మహిళలకు ఉన్నత విద్యావంతులు కావాలని ఆనాటి మహిళలకు గల కట్టు బాట్లను ఛేదించి మహిళలు చదువుకుంటూనే వృద్ధిలోకి వస్తారని అనేక ఉద్యమాలు చేసి మహిళా విద్యకు ఎంతగానో కృషి చేశారు.వసుదైక కుటుంబం అనే భావన అనేది చాలా గొప్పది. మనం మన దగ్గర చదివే పిల్లలను ఒక కుటుంబ సభ్యుల వలె చూసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద విద్యార్థులకు చిత్త శుద్ధితో వారికి చదువు, మెను ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని మీకు పిల్లలకు మీకు ఎంతగానో ఆనందం కలుగుతుందని తెలిపారు.నిరాయడం, చదవడం అనేది మొదటి తరగతి నుండే కి ఏకాగ్రతగా ఆటల మరియు పాటల రూపంలో పిల్లలకు బోధించాలి. పిల్లలతో ఆప్యాయంగా ఉపాధ్యాయులు మెలిగితే చెప్పింది వేరంగా ఇష్టం నేర్చుకుంటారని మీరు చెప్పే చదువు పిల్లలకు చదువు ఇష్టం కలిగేలా బోధన ఉండాలని తెలిపారు.పిల్లల పట్ల శ్రద్ధగా చదివించి మానసిక స్థైర్యాన్ని కలిగించి ఒక ధైర్యాన్ని నింపాలి. విద్యార్థులతో రోజు ఒక 15 నిముషాల శ్వాస మీద ధ్యాస సంబంధించినవి వ్యాయామాలు చేయించాలని నిత్యజీవితంలో ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు.అనంతరం పలువురు ఉత్తమ సేవలు అందించిన మహిళా ఏంఈఓ లు ఉపాధ్యాయులనుసన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ లు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ కూతురుకు పలువురి ఆశీస్సులు, అభినందనలు



**జమ్మికుంట/హుజూరాబాద్,జనవరి 03( మన వార్త ప్రతినిధి):**హుజూరాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ కుమార్తె 21వ రోజు శుభకార్యానికి పలువురు ప్రముఖులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి అర్జున్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. చిన్నారిని ఆశీర్వదించిన వారిలో మాజీ మంత్రి మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు, మాజీ రాష్ట్ర ఇంటలిజెన్స్ చీఫ్ వి నవీన్ చంద్, జిల్లా అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎంఎల ఇంచి వేణు, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, రిటైర్డ్ ఏసిపి వి రమణమూర్తి, సాఫ్ట్వేర్ కంపెనీ సీఈవో సబ్బని వెంకట్, న్యాయవాదులు ముక్కెర రాజు, లక్ష్మణమూర్తి సాంబమూర్తి, అందె వెంకటేశ్వరరావు, స్వర్గోదయం ప్రతినిధి మండల యాదగిరి, పలువురు మాజీ కౌన్సిలర్లు, సీనియర్ పాత్రికేయులు, తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.


## తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):**భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై, సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు. బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య పరచాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల చదువుల తల్లి సావిత్రిబాయి పూలే



**-మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్...**

**హనుమకొండ జనవరి 3 మనవార్త ప్రతినిధి** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని కొనియాడారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన మహనీయురాలు అని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సల్వాజీ రవీందర్ రావు,నయీముద్దీన్,బుద్ధె వెంకన్న,మహమూద్ గౌస్ ఖాన్, సారం రఘు,సంపతి రఘు, తక్కళ్లపల్లి వినీల్ రావు,సూరనేని మహేష్, దరిగి రమేష్,గద్దెపాటి సాయి కుమార్,సల్మాన్,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యతో సమాజాభివృద్ధి పెద్దపల్లి: పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):**బాలికా విద్యతో కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహశీల్దార్ రామచందర్, డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, బాలిక విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ మహిళలు చదువుకునేందుకు విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లు బాగుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త తో కలిసి బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు కృషి చేశారని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహిళల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎంపి లాడ్స్ నిధులనుండి సహకరిస్తానని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో 5 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని, మంచిర్యాల జిల్లాలో వందే భారత్ ట్రైన్ నిలుపుదల చేయడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని, తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. మహిళా విద్యతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూమి ఉన్న వారికి భూమి, డబ్బు ఉన్న వారికి డబ్బు ఉంటుందని, కానీ చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఆదర్శంగా ఉండవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు



**-పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ...**

**మంచిర్యాల, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):** భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాల లో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపి లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహశీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు నర్సింగాపూర్ గ్రామం లో ఉచిత వైద్య శిబిరం..




**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):**వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హరి హర క్షేత్రం నర్సింగాపూర్ పోషక సమితి ట్రస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ సభ్యులు పత్తి దిలీప్ రెడ్డి, సరోత్తం రెడ్డి కుమారుడు వారి సహకారంతో వేద కంటి మరియు చెవి, ముక్కు, గొంతు వైద్య ఆసుపత్రి సౌజన్యంతో నర్సింగాపూర్ గ్రామంలో భారీ స్థాయిలో ఉచిత కంటి మరియు చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం నిర్వహించనున్నారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిప్రస్తుత పరిస్థితుల్లో కంటి చూపు సమస్యలు, చెవికి సంబంధించిన లోపాలు, ముక్కు మరియు గొంతు వ్యాధులు గ్రామీణ ప్రజల్లో ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు ఈ శిబిరం ఒక గొప్ప వరంగా నిలవనుంది. చిన్న సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల పెద్ద వ్యాధిగా మారుతున్న సందర్భాలను దృష్టిలో పెట్టుకొని, ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మద్యం తాగి వాహనం నడిపితే తప్పదు జైలు శిక్ష



**మందమర్రి, జనవరి 03 (మన వార్త ప్రతినిధి):**మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శశిధర్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా మందమర్రి సర్కిల్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్లో పట్టుబడిన 35 మంది వాహనదారులకు మందమర్రి సర్కిల్ కార్యాలయంలో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులను సైతం భాగస్వాములను చేశారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం, మెసేజ్ చేయడం వల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనం నడపాలని వాహనదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ ఎల్ భూమేష్, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):**బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఆశావహులు, పట్టణ పధాదికారులు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ



పై కాషాయ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు ఏకతాటిపై ఉండాలని పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు .నిబిజెపి పార్టీ సిద్ధాంతాలతో పనిచేసే ప్రతి కార్యకర్తకు కౌన్సిలర్ గా అవకాశం పార్టీ కల్పిస్తుందని, జమ్మికుంట పట్టణంలో ఏలాంటి విభేదాలు కార్యకర్తల మధ్య లేవని, పార్టీకోసం పనిచేసే వారికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా, పట్టణ పార్టీ అధ్యక్షుల అనుమతి లేకుండా వర్గం పేరుతో, టికెట్ల పేరుతో హామీలు ఇచ్చేవారిని, ఒకరి ఇద్దరి ఉనికి కోసం పార్టీ కార్యకర్తలను గందరగోళం సృష్టించే విధంగా నడిచే నాయకులను నమ్మి మోసపోవద్దని ఆకుల రాజేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ఓటరు లిస్టు పరిశీలించి, అభ్యంతరాలను 5వ తేది లోగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ వలలో సామాన్యుడు, కేసు నమోదు..

**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):** సైబర్ మోసాలకు వ్యక్తి డబ్బులు పోగొట్టుకోగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట కు చెందిన నోముల కీర్తి కుమార్ అనే వ్యక్తి తన స్నేహితుడైన బాలరాజు అనే వ్యక్తి నుండి తన అకౌంటు పనిచేయడం లేదని తనకి అర్జెంటుగా రూ 65000 కావాలని తన వాట్సాప్ కు మెసేజ్ పెట్టగా అది నమ్మి స్నేహితుడు పంపించిన నంబర్ కి గూగుల్ పే ద్వారా రూ 65000 పంపించి తన స్నేహితుడికి డబ్బులు పంపానని ఫోన్ చేయగా ఫోన్ హ్యాక్ అయిందని స్నేహితుడు బాలరాజు తెలుపగా సైబర్ క్రైమ్ కి గురయ్యానని తెలుసుకొని సైబర్ ఫోటోలో కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.వివిధ రకాలుగా సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారు,వాటిని నమ్మి మోసపోవద్దని సీఐ తెలిపారు.


# కొరపల్లిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు పింగిలి చైతన్యా రమేష్ ముదిరాజ్(యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ) మరియు పల్లె కవిత(ఫీల్డ్ అసిస్టెంట్)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే కుల లింగ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన విధానాన్ని మరియు అనగారిన వర్గాల మహిళల విద్య కోసం మరియు మహిళల విద్య అణిచివేత ధోరణికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విధానాన్ని మరియు మహిళల కోసం భారత దేశంలో మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎన్నో సేవలు చేశారని సేవలను కొనియాడారు. 1873 సంవత్సరంలో సత్య శోధన సమాజం సంస్థను స్థాపించి సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉప సర్పంచ్ బక్కతట్ల రాజు , వార్డు సభ్యులు తాళ్లపల్లి లలిత శ్రీనివాస్, నల్లగాష హరీష్, ఏక్ కుమార్, గిరవెన సౌజన్య సతీష్, పల్లె నిఖిలగౌడ్, మాజీ సర్పంచ్ రమా రాజయ్య, మహిళా సంఘ సిఏలు గిరవేనా సునీత, తాటి కంటి వినోద, మరియు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చదువు అనే ఆయుధంతో సామాజిక అసమానతలను రూపుమాపిన ధీర వనిత సావిత్రిబాయి పూలే

భారత సమాజ చరిత్రలో చదువు అంటే కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైన కాలంలో, ఆ గోడలను కూల్చిన విప్లవాత్మక వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే. చదువు అనే ఆయుధంతో సామాజిక అసమానతలను




ఎదుర్కొని, మహిళలకు, దళితులకు, అణగారిన వర్గాలకు అక్షరజ్ఞానాన్ని అందించిన ధీర వనిత ఆమె. సమాజం విధించిన అడ్డంకులను లెక్కచేయకుండా, మార్పుకు మార్గం చూపిన సాహసవంతురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారు.నిభారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన ప్రయాణం సులభమైనది కాదు. పాఠశాలకు వెళ్లే మార్గంలో రాళ్లు, మట్టితో దూషణలు, అవమానాలు ఎదురైనా, అవన్నీ చిరునవ్వుతో తట్టుకొని, పుస్తకాన్ని చేతిలోంచి వదలలేదు. ఒకచోట కాదుడ అడుగడుగునా అవరోధాలే. అయినా చదువే విముక్తి అనే నమ్మకంతో ముందుకు సాగారు. ఈ ధైర్యమే ఆమెను 'క్రాంతిజ్యోతి'గా మలిచింది.నిస్త్రీలకు చదువు అవసరం లేదన్న అపోహలను ఆమె ఆచరణతోనే కూల్చారు. బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి, చదువు ద్వారా ఆత్మగౌరవం, ఆలోచనా స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమని నిరూపించారు. చదువు కేవలం అక్షరాల పరిచయం మాత్రమే కాదని, అది ఒక సామాజిక మార్పు సాధనమని ఆమె జీవితమే చెప్పింది. మహిళ చదువుకుంటే కుటుంబం మారుతుందని, కుటుంబం మారితే సమాజం మారుతుందని ఆమె నమ్మకం.నిసావిత్రిబాయి పూలే చేసిన సేవలు కేవలం విద్య వరకే పరిమితం కాలేదు. బాల్యవివాహాలు, కుల వివక్ష, స్త్రీల అణచివేత వంటి సామాజిక కీడు వ్యవస్థలపై ఆమె ధైర్యంగా ప్రశ్నలు లేవనెత్తారు. సమాజం వెలివేసిన వారికి తోడుగా నిలిచి, మానవత్వమే మతమని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పారు. అణగారినవారికి అక్షర జ్ఞానం ఇచ్చిన ఆమె, ఆత్మవిశ్వాసం అనే వెలుగును కూడా అందించారు.నిఈ రోజు మనం చూస్తున్న మహిళా సాధికారత, విద్యలో మహిళల ప్రగతి, సమాన హక్కుల కోసం సాగుతున్న పోరాటాలకు సావిత్రిబాయి పూలే రగిలించిన అక్షర జ్యోతే బలమైన పునాది. ఆమె చూపిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకం. చదువు ద్వారా మాత్రమే సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించవచ్చని ఆమె జీవిత సందేశం నేటికీ అంతే ప్రాసంగికం.నిభారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహోనీయ సామాజిక సంస్కర్త 'క్రాంతిజ్యోతి' సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగాడనిచీకటిని చీల్చిన ఆ వెలుగుకు,నిమార్పుకు మార్గం చూపిన ఆ ధైర్యానికి,నిభావితరాలకు అక్షర జ్ఞానం అందించిన ఆ గొప్ప మనసుకునిఘన నివాళులు.

# యువతను మింగేస్తున్న నిరుద్యోగ వలయం






**డెస్క్,** దేశవ్యాప్తంగా చదువు పూర్తిచేసిన యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగమే. డిగ్రీలు, పీజీలు, ఇంజినీరింగ్, మెడిసిన్, ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన లక్షల మంది యువత ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు చదువు అంటే భవిష్యత్తుకు భరోసా అన్న భావన ఉండేది. కానీ ఇప్పుడు అదే చదువు ఉపాధికి దారి తీస్తుందా? అనే ప్రశ్న యువత మనసుల్లో బలంగా వినిపిస్తోంది. కుటుంబాలు అప్పులు చేసి చదివించిన పిల్లలు, ఉద్యోగం లేక ఇంటికే పరిమితమవుతున్న దృశ్యాలు సాధారణమైపోతున్నాయి.నిప్రభుత్వ ఉద్యోగాల విషయానికి వస్తే యువత ఆశలు మరింతగా చిదిమిపోతున్నాయి. నోటిఫికేషన్లు ఆలస్యంగా రావడం, వచ్చినా నియామక ప్రక్రియ పూర్తి కాకపోవడం, కోర్టు కేసులు, వాయిదాల మధ్య యువత జీవితం గడిచిపోతోంది. ఒక నోటిఫికేషన్ కోసం మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు సిద్ధమయ్యే యువత, చివరికి ఫలితం లేకుండా నిలిచిపోతున్నారు. ఈ నిరీక్షణలో వయస్సు మించిపోవడం, కుటుంబ ఒత్తిడి పెరగడం, మానసిక ఒత్తిళ్లు తీవ్రమవుతున్నాయి.నిపోటీ పరీక్షల సంస్కృతి యువత జీవితాలను పూర్తిగా మార్చేస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు పుస్తకాల మధ్యే జీవితం సాగుతోంది. కోచింగ్ సెంటర్లు, పరీక్షా ఫీజులు, ప్రయాణ ఖర్చులు కలిసి యువతపై ఆర్థిక భారం మోపుతున్నాయి. అయినా సరే ఉద్యోగం దక్కుతుందన్న గ్యారంటీ లేదు. ఈ పరిస్థితి యువతలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. చదువు చేసినా నిరుద్యోగమేనా? అన్న భావన బలపడుతోంది.నిప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు ఉన్నా అవి యువత ఆశలను నెరవేర్చడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తక్కువ జీతాలు, ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల యువత ఆర్థికంగా నిలదొక్కుకోలేకపోతోంది. చదువుకు పెట్టిన ఖర్చు తిరిగి రాకపోవడం, కుటుంబ బాధ్యతలు పెరగడం యువతను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తోంది. ఉద్యోగం ఉన్నా జీవన భద్రత లేని పరిస్థితి, ఉద్యోగం లేకపోతే సమాజంలో గౌరవం తగ్గుతుందన్న భావన యువతను కలచివేస్తోంది.నినైపుణ్యాభివృద్ధి పేరుతో చేపడుతున్న కార్యక్రమాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటు, స్థానికంగా ఉద్యోగాల సృష్టి వంటి అంశాలపై సమగ్ర దృష్టి కనిపించడం లేదని యువత భావిస్తోంది. యువత శక్తిని సద్వినియోగం చేయలేకపోతే అది వ్యక్తిగత సమస్యగా మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.నిచదువుకున్న యువత నిరుద్యోగంగా ఉంటే సమాజంలో అసంతృప్తి, ఆగ్రహం పెరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి లేని యువత నిరాశలోకి వెళ్లడం, దారితప్పే అవకాశాలు పెరగడం, మానసిక సమస్యలు ఉత్పన్నమవడం వంటి ప్రమాదాలు ఎదురవుతాయన్న ఆందోళనలు ఉన్నాయి. ఇది కేవలం యువత సమస్య మాత్రమే కాదుడ దేశ భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా మారుతోంది.నిఇప్పటికైనా పాలకులు యువత సమస్యను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ బలపడుతోంది. నోటిఫికేషన్లను సమయానికి విడుదల చేయడం, నియామకాలను పారదర్శకంగా పూర్తి చేయడం, పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం వంటి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. చదువు చేసిన యువత అడుగుతున్న ప్రశ్న ఒక్కటేడ మా చదువుకు విలువ ఎప్పుడు దక్కుతుంది?

# ధరలు ఆకాశానికి జీతాలు నేలకే!



దేశంలో నిత్యవసర ధరలు నియంత్రణ తప్పుతున్నాయి. బియ్యం, పప్పులు, వంటనూనె, కూరగాయలు, పాలు, గ్యాస్, విద్యుత్ వంటి నిత్యావసరాలు సామాన్యుడి చేతికి అందని స్థాయికి చేరుతున్నాయి. మార్కెట్‌కు వెళ్లాలంటేనే భయం కలిగే పరిస్థితి నెలకొంది. రోజువారీ ఖర్చులు పెరుగుతుంటే కుటుంబ బడ్జెట్ పూర్తిగా తారుమారవుతోంది.నిఇంతటి ధరల పెరుగుదల మధ్య కూడా ఉద్యోగస్తుల జీతాల్లో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదు. ప్రైవేట్ రంగంలో జీతాలు సంవత్సరాలుగా అదే స్థాయిలో నిలిచిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగులకూ పెరిగిన ఖర్చులకు తగినంత ఉపశమనం లభించడం లేదు. ఆదాయం ఒకటే ఉండగా ఖర్చులు పెరిగిపోవడంతో జీవనం రోజురోజుకూ కష్టంగా మారుతోంది.నిదీనికి తోడు ఇంటి రుణాలు, విద్యా రుణాలు, వాహన ఈఎంఐలు, చిట్టీల కట్టుబాట్లు నెలనెలా తప్పనిసరిగా చెల్లించాల్సి వస్తోంది. జీతం చేతికొచ్చేలోపే ఈఎంఐలు, బకాయిలకే ఎక్కువ మొత్తం ఖర్చవుతోంది. మిగిలిన డబ్బుతో నెలంతా కుటుంబాన్ని నడపడం అసాధ్యంగా మారుతోంది. చిన్న అవసరాలకైనా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.నిపిల్లల చదువు, వైద్యం వంటి మౌలిక అవసరాలే ఇప్పుడు భారంగా మారాయి. ఒక చిన్న అనారోగ్యమే వేల రూపాయల ఖర్చుగా మారుతోంది. భవిష్యత్తు కోసం పొదుపు చేయాలన్న ఆలోచన పూర్తిగా కనుమరుగవుతోంది. ఒకప్పుడు నెలాఖరు వరకు ప్లాన్ చేసుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలుడ ఇప్పుడు నెల మధ్యకే ఆర్థికంగా కుంగిపోతున్నాయి.నిధరల నియంత్రణ లేకుండా, ఆదాయ భద్రత కల్పించకుండా సామాన్యుడి జీవితం ఎలా మెరుగుపడుతుంది?నిపేద□మధ్యతరగతి కుటుంబాల ఈ వేదనను పాలకులు ఎప్పుడు గుర్తిస్తారు?నిజీవించడమే భారంగా మారిన ఈ పరిస్థితికి పరిష్కారం ఎప్పుడు వస్తుంది?